# గ్రామ ఐక్య సంఘాలకు వాటర్‌షెడ్‌పై

# అవగాహన శిక్షణ నమూనా

సహకారం : - వాసన్

**వాసన్**

**వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్క్**

12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017

ఫోన్: 27015 295/27015296

# గ్రామ ఐక్య సంఘాలకు వాటర్‌షెడ్‌పై అవగాహన శిక్షణ నమూనా

## ఉద్దేశ్యాలు:

1. వాటర్‌షెడ్ స్ఫూర్తి, లక్ష్యాలు, ఫలితాల గురించి వివరించడం
2. గ్రామాభివృద్ధిలో వాటర్‌షెడ్ పాత్ర గురించి వివరించడం
3. వి.ఓ.లకు వాటర్‌షెడ్‌పై అవగాహన

కాల వ్యవధి : 3 రోజులు

## సెషన్ 1:

- పరిచయాలు, శిక్షణ కార్యక్రమం ఉద్దేశం 45 నిమిషాలు

అ. **ఉద్దేశం:**

1. శిక్షణార్థుల పరిచయాలు
2. ఒకరితో ఒకరు కలసి మెలిసే విధంగా, స్నేహపూరిత వాతావరణం కల్పించటం

ఆ. **పద్ధతి:**

ఆట ద్వారా:

ఆట వివరాలు:

ప్రతి వ్యక్తి తన పేరు ఒక కాగితంపై రాసి, గది మధ్యలో ఉంచాలి. ఈ కాగితాలని కలపాలి. వాటిలో నుంచి అందరూ ఒక్కొక్క కాగితం తీసుకోవాలి. తనకు వచ్చిన కాగితంపై రాసిఉన్న పేరుగల వ్యక్తి ఎవరు - అని ప్రతి ఒక్కరూ తెలుసుకొనే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా అందరినీ అడుగుతూ ఆ వ్యక్తిని గుర్తించాక, పరస్పరం పరిచయాలు చేసుకోవాలి. తరువాత ఫెసిలిటేటర్ అందరినీ గుండ్రంగా కూర్చోమనాలి. ఎవరో ఒకరు, తనకు పరిచయమైన వ్యక్తి వివరాలు అందరికీ చెప్పాలి. ఆ తర్వాత ఆ వ్యక్తి కూడా తనకు పరిచయమైన ఇంకో వ్యక్తి వివరాలు చెప్పాలి. ఈ విధంగా ఒక పరిచయాల మాల మొదలవుతుంది.

ఇ. **కావలసిన వస్తువులు:** కాగితం ముక్కలు, కార్డ్స్, స్కెచ్ పెన్నులు

ఈ. **ముఖ్య ప్రశ్నలు:** పరిచయాలలో ఏయే విషయాల గురించి మాట్లాడాలి?

ఉ. **జవాబులు:** పేరు, ఊరు, ఏం చదివారు, కుటుంబ వివరాలు, అభిరుచులు వగైరా

ఊ. **సమయం:** 25 సభ్యుల బృందానికి ఇంచుమించు 45 నిమిషాలు

## ఎ. ఫెసిలిటేటర్‌కి సూచనలు:

1. అందరూ నిర్భయంగా, అందరితో మాట్లాడుతున్నరా లేదా అని గమనించాలి. ఎవరికైనా సంకోచంగా ఉంటే కొంచెం ప్రోత్సాహించాలి.
2. ఎవరైనా, మంకు పట్టుతో కలవకుండా ఉంటే ఎక్కువ వత్తిడి చేయవద్దు.
3. ఆట వివరాలు, నియమాలు చెప్పేటప్పుడు పరిచయాలలో కొంత ఆసక్తి కలిగించిన విషయాలు,

వారు చదివిన పుస్తకం గురించో, వారికి నచ్చిన వ్యక్తి గురించో తెలుసుకొమ్మని, ఆ తర్వాత వాటి గురించి అందరికీ చెప్పమని సలహా యివ్వండి.

## 2. సెషన్

ఉద్దేశం : సహజవనరులకు సంబంధించి అప్పులు ఎంతమంది తీసుకుంటున్నారో తెలుసుకోవడం

విషయం: అప్పుల విశ్లేషణ, వ్యవసాయ వివరాలు

పద్ధతి: చిన్న గ్రుపుల చర్చ

కావలసిన మెటీరియల్: బ్రౌన్ షీట్లు, మార్కర్లు, అప్పుల విశ్లేషణ ఫార్మేట్స్

సమయం: 2 గం॥

వివరణ: గ్రూపు సభ్యులను చిన్న గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు ఒక ఫెసిలిటేటర్ ఉండి అప్పుల విశ్లేషణ మరియు వ్యవసాయ వివరాలు వివరంగా బ్రౌన్‌షీట్‌పై వ్రాసి ప్రెజెంట్ చేయించాలి.

అప్పుల విశ్లేషణలో తెలుసుకోవలసిన వివరాలు:

| క్ర.సం. | సభ్యురాలి పేరు | నెల పొదుపు | ఎక్కడెక్కడి నుండి అప్పులు పొందారు | ఎన్ని సార్లు | ఎందు నిమిత్తం | వడ్డీ ఎంత? | షావుకారు వద్ద ఎంత? | సంఘం వద్ద ఎంత? | సమస్యలు | ప్రస్తుతం ఎంత అప్పు? |
|---|---|---|---|---|---|---|---|---|---|---|

వ్యవసాయ వివరాలు:

1. ఎంత భూమి ఉంది.
2. ఏమి పంటలు పండిస్తున్నారు.
3. మందు సంచులు ఎక్కడ కొంటున్నారు
4. ఎంత రేటు?
5. రవాణా సౌకర్యాల గురించి

ఫెసిలిటేటర్ సూచనలు

- గ్రూపు చర్చలలో ప్రతి సభ్యురాలి వివరాలు తెలుసుకోవాలి.
- ప్రజంటేషన్ అనంతరం అప్పులు దేనికి సంబంధించి ఎక్కువ తీసుకుంటున్నారో రాసి పెట్టాలి.
- అప్పుల విశ్లేషణ, వ్యవసాయ వివరాలు, చర్చించిన ఉద్దేశం సభ్యులకు తెలియచేయాలి.

## 3. సెషన్

విషయం:- గ్రామంలో ప్రకృతి వనరుల పరిస్థితులు / సమస్యలు - ప్రభావంపై చర్చ

ఉద్దేశం:

1. గ్రామ పరిస్థితులు / సమస్యలపై అవగాహన కల్పించడం
2. సమస్యలు కారణాలు గుర్తించడం, ప్రభావాన్ని అంచనా వేయడం
3. గ్రామ అభివృద్ధి క్రమంలో గ్రామస్తులందరూ కలిపి సామూహికంగా/ ఉమ్మడిగా చేపట్టిన కార్యక్రమాలు / అనుభవాలు గుర్తు తెచ్చుకోవడం / వాటిని విశ్లేషించడం

పద్ధతి:- గ్రూప్ చర్చ / సమస్యల వృక్షం

సమయం: గంటన్నర

వివరణ:

శిక్షణార్థులను ఐదు గ్రూపులుగా విభజించాలి. వీటిలో ఒక గ్రూపును భూమి (వ్యవసాయం, ఉమ్మడి వనరులు, అడవులు) సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటిలో ముఖ్య కారణాలు, వాటివల్ల ప్రభావంపై చర్చించమని అడగాలి. ఇంకో గ్రూపును నీరు ( తాగునీరు, సాగునీరు)కి సంబంధించిన అంశాలపై చర్చించమని కోరాలి. మూడో గ్రూపును పశువులు / జీవ సంపద సమస్యలు, కారణాలు, ప్రభావం వంటి అంశాలు చర్చించమని అడగాలి. మిగతా రెండు గ్రూపులు వారి గ్రామంలో ఉమ్మడిగా చేపట్టిన పనులు, వాటివల్ల కలిగిన ఫలితం వంటి అంశాలపై చర్చించమని కోరాలి.

ఒక్కో గ్రూపు అరగంట సేపు చర్చ జరపాలి. చర్చల సారాంశాన్ని మిగతా అందరికీ వివరించాలి.

మెటీరియల్:

1. గ్రూపు చర్చల్లో వచ్చిన సారాంశాన్ని క్రోడీకరిస్తూ, భూమి, నీరు, అంశాలకు సంబంధించిన సంబంధాలను వివరించే బుక్‌లెట్/బ్రోచర్ ఇవ్వవచ్చు
2. ఇందూరు గుబ్బడి కేస్ స్టడీలు

కీలక ప్రశ్నలు/ సమాధానాలు:

1. మీ గ్రామంలో భూమి, నీరు, పశు సంపదకు సంబంధించిన సమస్యలు, కారణాలు, వాటివల్ల కలిగిన ప్రభావం ఏమిటి?
2. మీ గ్రామంలో అందరూ కలిసికట్టుగా చేపట్టిన పనులేమైనా వున్నాయా? వాటివల్ల కలిగిన లాభం/నష్టం వివరించండి
3. ఊళ్లో అందరూ కలిసి పనిచేసుకోవడానికి వున్న అవకాశలేమిటి? (సమాధానాలు గ్రూప్ చర్చల్లో వస్తాయి)

ఫెసిలిటేటర్‌కు సలహాలు:

1. శిక్షణార్థుల గ్రామం గురించి మాత్రమే చర్చించాలని చెప్పాలి.
2. సమస్యల గుర్తింపులో శిక్షణార్థులు సహజ వనరులకు సంబంధించిన అంశాలపై మాత్రమే దృష్టి నిలిపేటట్టు చూడాలి.
3. ఇందులో గ్రూపు చర్చలు పద్ధతులయ ఆధారంగా జరుగుతుంది. ఆ రెండు పద్ధతులపై అవగాహన కలిగివుండాలి.

## 4. సెషన్

విషయం:

- గ్రామ సమస్యల విశ్లేషణ, పరిష్కారాలలో వాటర్‌షెడ్ పాత్ర

ఉద్దేశం:

1. గ్రామ పరిస్థితులనాదారంగా, వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశాలను/ లక్ష్యాలను

చేయవలసిన పనులను వివరించడం

2. వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని గ్రామ పరిస్థితులకు అన్వయించడం

పద్ధతి:

- గ్రూప్ చర్చ / ప్రజేంటేషన్

వివరణ:

గ్రూపు చర్చలలో సెషన్ 2 లో జరిగిన చర్చలను వివరంగా చర్చించడం, సమస్యల విశ్లేషింపజేయడం, సమస్యల పరిష్కారానికై ఏ పనులను చేపట్టాలి, ఆ పనుల వల్ల కలిగే ప్రభావఫలితాలేమిటి? గ్రూపులలో చర్చించాలి. సమస్యల పరిష్కారానికి ఏం చేయాలి? ఎందుకు చేయాలి అనే అంశాలు గ్రూపులలో చర్చించాలి . ఏం చేయాలి అన్న ప్రశ్నకు సమాధానాల కార్యక్రమంలో చేయవలసిన పనులవుతాయి. ఎందుకు చేయాలి అనే ప్రశ్నకు సమాధానాలు కార్యక్రమ ఉద్దేశాలను ప్రతిబింబిస్తాయి. కార్యక్రమం చేసుకునే తీరును వివరించడానికి ముందు సెషన్‌లో ఉమ్మడిగా చేపట్టిన పనులు / కార్యక్రమాలను నమూనా ఉదాహరణగా చూపిస్తూ, వారి వారి గ్రామాలలో అలాంటి ఉమ్మడి పనులకై ఉన్న అవకాశాలను బేరీజు వేసుకొమ్మని చెప్పాలి. ఈ ప్రశ్నల సమాదానాల్ని గైడ్‌లైన్స్‌లో వాటర్‌షెడ్ కార్యక్రమ అమలుకై పేర్కొన్న ఉద్దేశాలు, లక్ష్యాలు తో అన్వయించాలి.

మెటేరియల్:

1. గైడ్‌లైన్స్ (తెలుగు) లో సంబందిత (14,42) పారాగ్రాప్ నోట్స్

కీలక ప్రశ్నలు :

1. గ్రామ సమస్యలకు ప్రకృతి వనరులకు ఉన్న సంబంధంమేమిటి?
2. వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశాలేమిటి? అందులో చేయగలిగిన పనులేమిటి?

సమాధానాలు:

- ప్రకృతిలోని సహజ వనరులు మన జీవనాధారాలు, భూమి, నీరు, వంటి ఈ వనరుల వలనే మన మనుగడ సాగుతున్నది. అవి నాశనమయితే మన మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. ప్రకృతి వనరులను కాపాడుకుంటే మనను మనం కాపాడుకున్నట్లే. ఒక రకంగా మనల్ని మనకు బతికించుకున్నట్లు. ఎందుకంటే గ్రామానికి సంబంధించిన ప్రతి సమస్య కూడా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రకృతి వనరులతో ముడిపడి ఉన్నవే.

ఫెసిలిటేటర్‌కు సలహాలు:

1. గైడ్‌లైన్స్‌ను వాటి ఉద్దేశాలను చదివి తెలిసికొని ఉండాలి.
2. గ్రామ సమస్యలకు, ప్రకృతి వనరులకు గల సంబందాన్ని అన్వయించగలగాలి.
3. వాటర్‌షెడ్ ఉద్దేశాలను, చేయగలిగిన పనులను ముందు జరిగిన చర్చల సారాంశానికి వర్తింపచేసే ప్రయత్నం చేయాలి.

**5.** సెషన్ సమయం: 2 గంటలు

విషయం:

- వాటర్‌షెడ్ కార్యక్రమంలో ప్రాదాన్యతలు, నియమాలు

ఉద్దేశం:

- గ్రామ సమస్యలలో ప్రాదాన్యతలు గుర్తించడం, వాటిని పరిష్కారానికి అనుగుణమైన నియమాలు రూపొందించుకోవడం

పద్ధతి:

- పోస్టర్స్

వివరణ:

పోస్టర్స్‌తో గ్రూపు చర్చలు నిర్వహించాలి. పోస్టర్స్‌లో ఉన్న ప్రశ్నలకు సమాదానం చెప్పి, వాటినుండి నియమాలు, ప్రాధాన్యతలు ఆలోచించాలి. చర్చకు గాను ఒక్కొక్క గ్రూపుకు 20 నిమిషాలు సమయం కేటాయించవచ్చు. పోస్టర్స్‌లోని ప్రశ్నలకు సమాదానాలు రాసి, తమ తమ ప్రాదాన్యతలను మిగతా గ్రూపులతో పంచుకోవాలి.

మెటేరియల్:

పోస్టర్స్ (ఫెసిలిటేటర్‌కు) ప్రాధాన్యతలను వివరించే బ్రోచర్

కీలక ప్రశ్నలు :

1. వాటర్‌షెడ్‌లో ప్రధాన్యతలేమిటి?
2. వాటర్‌షెడ్ కార్యక్రమానికి సంబందించి నియమాలేమిటి?

సమాధానాలు:

1 మహిళలకు, పేదలకు అనుగుణమైన కార్యక్రమాలు రూపొందించడం, ఉమ్మడి వనరులకు ప్రాదాన్యం, సామూహికంగా, ఎక్కువ ముందే లాభం కలిగించే పనులకు ప్రాదాన్యమివ్వడం

2. ప్రణాళికలు ప్రజలే చేయాలి, నిర్ణయాధికారం ప్రజలదే, జీవనోపాది పెంపొందించే కార్యక్రమాల అమలు, చేపట్టిన పనులు కలకాలం నిలిచే వ్యవస్థ రూపొందించుకోవాలి.

ఫెసిలిటేటర్‌కు సలహాలు:

1. గ్రామంలో ఎన్నొ సమస్యలున్నా, పేదలకు మహిలలకు సంబంధించిన సమస్యలకు ప్రాదాన్యం పెంచే విదంగా ఫెసిలిటేట్ చేయాలి.
2. 80,20 గేమ్ ఆడించాలి (సమయాన్ని బట్టి) దాని ద్వారా అభివృద్ధి కార్యక్రమాలలో పేదలు ఏ విధంగా వివక్షకు గురవుతున్నరో తెలియ చేయాలి.

**6.** సెషన్ సమయం: 2 గంటలు

విషయం:

- వాటర్‌షెడ్ లో సాంకేతిక అంశాలు

ఉద్దేశం:

- వాటర్‌షెడ్ స్వరూప, ముఖ్యమైన భాగాలపై పరిచయం కల్పించడం

పద్ధతి:

1. క్షేత్ర సందర్శన ( శిక్షణ జరిగే ప్రాంతంలోనే)

2. ఒక చిన్న 3 డి - మోడల్‌ని చూపించడం

వివరణ:

<u>మొదటి పద్ధతి:</u> శిక్షణార్థులందరినీ ఎగుడుదిగుడుగా వున్న ప్రాంతం దగ్గరకి తీసుకెళ్లాలి. ఈ ప్రాంతంలో నీరు పారే మార్గాలను గుర్తించమని చెప్పాలి. నీరు ఎటు నుంచి ఎటువైపునకు పోతుందో అడుగు ఎత్తు నుంచి పల్లం దిశను గుర్తించేలా బాణం గుర్తుతో నీరుపోయే దిశను సూచించమని చెప్పాలి. ఆ మార్గ ం మీద నిర్దష్టమైన చోటుకు ఈను ఎన్ని వైపుల నుంచో వస్తుందో చెప్పమని కోరాలి. ఆ చోటుకు 'ఔట్‌లెట్' అని, నీరు పారే మార్గాన్ని 'డ్రైనేజి లైన్' అని, ఔట్‌లెట్‌కు నీరు ఏ ప్రాంతం నుంచయితే చేరుతుందో ఆ ప్రాంతాన్నాంతదానికి సంబంధించిన వాటర్‌షెడ్ అంటారని వివరించాలి. ఈ ఏ ప్రాంతం నుంచైతే నీటి ప్రవాహం మొదలవుతుందో దానిని 'రిడ్జ్ ' ప్రాంతం అంటారని చెప్పాలి.

రెండవ పద్ధతి: మోడల్‌ను గ్రూప్ మధ్యలో వుంచాలి. దానిపై వర్షం పడినట్లు ఊహించుకోవాలని కోరాలి. ఆ వర్షం నీరు ప్రవహించే మార్గాన్ని గుర్తించమని కోరుతూ పై పద్ధతిలో తెలిపిన విధంగానే రిడ్జి, ఔట్‌లెట్, డ్రైనేజి లైన్, వాటర్‌షెడ్ ప్రాంతాన్ని గుర్తించేట్టు చేయాలి.

మెటేరియల్:

వాటర్‌షెడ్ నమూనా

కీలక ప్రశ్నలు :

1. వాటర్‌షెడ్ అంటే ఏమిటి? దాని ముఖ్య భాగాలు ఏమిటి?
2. మీరు మీ గ్రామంలో వాటర్‌షెడ్ ప్రాంతాన్ని ఎలా గుర్తిస్తారు? దానిని బొమ్మ రూపంలో బోర్డుపై చూపించగలరా?

సమాధానాలు:

1 వాటర్‌షెడ్‌ను అంటే నీటి పరివాహక ప్రాంతం. ఒక ప్రాంతంలో పడిన వర్షం ఏ చోటు నుండి బయటికి పోతుందో ఆ ప్రాంతన్నంతా కలిపి వాటర్‌షెడ్ అంటారు.
వాటర్‌షెడ్ లో ముఖ్య భాగాలు:
1. రిడ్జి లైన్, 2. డ్రైనేజి లైన్, 3. ఔట్ లెట్
వాటర్‌షెడ్ కార్యక్రమం కోసం 500 హెక్టార్లు (1250 ఎకరాల) విస్తీర్ణం గల వాటర్‌షెడ్ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు.
2. ఇద్దరు / ముగ్గురు శిక్షణార్థులు బోర్డుపై వాటర్‌షెడ్ బొమ్మ నమూనాను వేసేలా ప్రోత్సహించాలి. నీటి ప్రవాహ దిశను, వాటర్‌షెడ్ భాగాలను గుర్తించేలా చూడాలి. బొమ్మగా వేసిన వాటర్‌షెడ్ ప్రాంతం విస్తీర్ణం ఎంత వుంటుందనేది వారినే అంచనాగా చెప్పమని కోరాలి.

ఫెసిలిటేటర్‌కు సలహాలు:

1. వాటర్‌షెడ్ ప్రాంతం, ఆ కార్యక్రమంలో జరిగే పనులు వేర్వేరు అన్న విషయాన్ని స్పష్టంగా వివరించగలగాలి.

2. గ్రామంలో వాటర్‌షెడ్ ప్రాంతాన్ని గుర్తించే విధంగా బొమ్మ నమూనా వేసేలా శిక్షణార్థులను ప్రోత్సహించాలి.

7. సెషన్ సమయం: 2 గంటలు

విషయం:

- వాటర్‌షెడ్ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం

ఉద్దేశం:

1. వాటర్‌షెడ్‌లో బృందాలు - స్వయం సహాయక సంఘాలు, వినియోగదారుల బృందాలు, వాటర్‌షెడ్ అసోసియేషన్, వి.ఓ. బాధ్యతలపై అవగాహన
2. వాటర్‌షెడ్ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి చేసే విధానాలను రూపొందించడం.

పద్ధతి:

1. కేస్ స్టడీపై చర్చ, వివరణాత్మక లెక్చర్
2. రిఫరెన్స్: మొగులుకింది పల్లె కేస్ స్టడీ

వివరణ:

శిక్షణార్థులందరినీ ఐదు గ్రూపులుగా విభజించాలి. కేస్ స్టడీలోని ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి మిగతా వారితో వాటిని పంచుకోవాలని కోరాలి. గ్రూప్‌లో చర్చకు ఒక్కో గ్రూప్‌నకు 45 నిమిషాలు సమయం కేటాయించవచ్చు. సమాధానాలు క్రోడీకరిస్తూ , ముందు సెషన్‌లో ప్రాధాన్యతలు, పనుల పరంగా పెట్టుకున్న నియమాలను వాటిలో అన్వయిస్తూ, వాటర్‌షెడ్‌లోని వివిధ బృందాల, వాటిలో ఏర్పడే కమిటి గురించి వివరించాలి. వీటి ఆధారంగానే బృందాలు, కమిటి బాధ్యతలను వివరించే ప్రయత్నం చేయాలి.

మెటేరియల్:

వాటర్‌షెడ్‌లో సంస్థాగత ఏర్పాట్లపై బ్రోచర్

కీలక ప్రశ్నలు :

1. వాటర్‌షెడ్ కార్యక్రమంలో ఏయే బృందాలు వుంటాయి? వాటి పాత్ర ఏమిటి?

సమాధానాలు:

1 వాటర్‌షెడ్ వనరులపై ప్రత్యక్షంగా ఆధారపడిన వారిని వినియోగదారుల బృందాలుగా ఏర్పాటు చేయవచ్చు. (ఉదా: ఉమ్మడి వనరులపై గడ్డి పెంపకం చేపట్టే మహిలలు, చెరువుల్లో చేపల పెంపకం దార్లు, భూమి కల్గిన రైతులు, వాటర్‌షెడ్ వనరులపై పరోక్షంగా ఆధారపడిన వారు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాట చేయవచ్చు. (వృత్తి పనులు)

2. వాటర్‌షెడ్ కార్యక్రమాలు నిర్వర్తించడానికి ~~ఈ~~ బృందాలు ప్రతినిధులుతో పాటు పంచాయితి ప్రతినిధితో వాటర్‌షెడ్ కమిటి ఏర్పాటవుతుంది.

ప్రతి బృందం వారు ఆధారపడిన వనరుల సంబంధించిన ప్రణాళికలు చేసుకుంటున్నారు. తగిన కార్యక్రమాలు అమలు చేస్తారు. వనరుల సమర్ధ యాజమాన్యనికై పాటుపడతారు.

ఫెసిలిటేటర్‌కు సలహాలు:

1. గైడ్‌లైన్స్ ఆధారంగా వాటర్‌షెడ్ బృందాలు, కమిటీ పాత్ర తెలుసుకుని వుండాలి.
2. గ్రూపులో అన్ని వర్గాల ప్రతినిధులు వుండేట్టు చూడాలి.

8. సెషన్ సమయం: 2 గంటలు

విషయం:

- వాటర్‌షెడ్ అమలు తీరుపై అవగాహన

ఉద్దేశం:

1. వాటర్‌షెడ్ కార్యక్రమంలో ముఖ్యమైన దశలో, ఆయా దశలల్లో జరిగే పనుల క్రమాన్ని వివరించడం.

పద్ధతి:

1. గ్రూపుల్లో జంబుల్ గేమ్

వివరణ:

శిక్షణార్థులందరినీ ఐదు గ్రూపులుగా విభజించాలి. వాటర్‌షెడ్ కార్యక్రమంలో ముఖ్య దశలను, ఆయా దశలలో చేపట్టే పనులను సూచించే బొమ్మలున్న కార్డులను ప్రతి గ్రూపునకు ఇవ్వాలి. వాటిని వారు తోచిన క్రమ పద్ధతిలో అమర్చమని కోరాలి. తరువాత దానిని మిగతావారికి వివరించామని అడగాలి. గ్రూపులు అమర్చిని క్రమ పద్ధతుల్లోని తేడాలు విశ్లేషించేలా చర్చకు ప్రోత్సహించాలి.

మెటీరియల్:

1. వాటర్‌షెడ్‌లో కార్యక్రమంలో ముఖ్యమైన దశలు, పనులను సూచించే బొమ్మలతో కూడిన బ్రోచర్
2. గ్రూపుల కోసం వాడే కార్డులు ( ఫెసిలిటేటర్‌కు)

కీలక ప్రశ్నలు :

1. వాటర్‌షెడ్ కార్యక్రమంలో ఏయే పనులు, ఎప్పుడు చేపడతారు?

సమాధానాలు:

1 రిఫరెన్స్ టూల్ కిట్ నుండి కొన్ని భాగాలు

ఫెసిలిటేటర్‌కు సలహాలు:

1. వాటర్‌షెడ్ కార్యక్రమం అమలు తీరులో కొంత వెసులుబాటుతో పాటు ఖచ్చితంగా అమలు చేసే క్రమం కూడా వుంటుందన్న విషయం ఫెసిలిటేటర్ గ్రహించాలి.
2. వెసులు బాటుకు ఒక ఉదాహరణ : గ్రామ సభ నిర్వహించడం / పంచాయితీ అనుమతి తీసుకోవడం
3. ఖచ్చితంగా అమలుచేసే క్రమానికి ఉదాహరణ: గ్రూపులు చేయకుండా కమిటీ చేయరాదు. ప్రణాళికలు/అంచనా లేకుండా పనులు చేపట్టరాదు.

**9. సెషన్** సమయం: **2** గంటలు

✪ వాటర్‌షెడ్‌లో సంఘాలు:-

1. వి.ఓ.
2. స్వయం సహాయక గ్రూపులు
3. వినియోగదారుల బృందాలు,
4. అసోసియేషన్

❖ పైన పేర్కొన సంఘాలు ఎలా ఏర్పడతాయి, వాటి పనితీరుగురించి ఫెసిలిటేటర్ సభ్యులకు తెలియచేయాలి.

❖ వాటర్‌షెడ్ కార్యక్రమాల ద్వారా ఎక్కువగా భూమికలిగిన వాళ్ళే లబ్దిపొందడం జరిగింది. భూమిలేని వారు, వారికి తగినంత ప్రాధాన్యత కాని, ఉపయోగంకాని జరగకపోవడం వలన భూమిలేని పేదలు ముఖ్యంగా మహిళలకు జీవనోపాధులను కల్గించే నిమిత్తం ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానమైన పాత్ర గ్రామ సంఘం నిర్వహించాలని గ్రామ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

**గ్రామ సంఘం అనగా:-**

గ్రామంలో ఏర్పడిన స్వయం సహాయక గ్రూపుల అన్నింటిని కలిపి గ్రామం సంఘంగా ఏర్పడటం జరిగింది. ఈ సంఘంలో ప్రతి బృందం నుండి ఇద్దరు సభ్యుల చొప్పున గ్రామ సభ్యులలో కార్యనిర్వాహక సభ్యులుగా ఉంటారు. కార్యనిర్వాహక సభ్యుల నుండి 5 గురు సభ్యులను ఆఫీస్ బేరర్లుగా ఎంచుకుంటారు. వీరిలో అధ్యక్షులు, కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కోశాధికారి, సహాయ కార్యదర్శి గా ఉంటారు. వీరితో పాటు గ్రామ సంఘానికి వాటర్‌షెడ్ సంఘం అధ్యక్షులు మరియు వాటర్‌షెడ్ కమిటి చైర్మన్, సలహాదారులగా ఉంటారు.

## ✪ గ్రామ సంఘం ఎందుకు?

❖ గ్రామ సంఘం గ్రామంలో గ్రూపులలోనిన పేదలను గుర్తించి వారి నైపుణ్యాలను పెంచటం ద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచడం

☆ ముఖ్యమైన ప్రశ్నలు:

1. గ్రామ సంఘం అంటే ఏమిటి? ఎందుకు?

☆ స్టాప్ అండ్ చెక్:

1. వాటర్‌షెడ్ సంఘాల గురించి తెల్సుకున్నారా? లేదా?
2. గ్రామ సంఘంపై అవగాహన కలిగిందా లేదా?

## ✪ ఫెసిలిటేటర్‌కు సూచనలు:

1. ప్రస్తుతం ఉన్న సంఘాలు ఎలా పనిచేస్తున్నాయి?
2. స్వయం సహాయక గ్రూపులుఅన్ని కలిసి ఉన్నాయా? వ్యక్తిగతంగా ఉన్నాయా?
3. కలిసిపనిచేస్తే ఉపయోగం ఏమైన ఉందా?

పైన పేర్కొన ఈ మూడు ప్రశ్నల తోటి సభ్యుల అభిప్రాయాలు తెల్సుకోడానికి ప్రయత్నిస్తూ సంఘాలు, మరియు గ్రామ సంఘం అనే అంశం పరిచయం చేయాలి.

**సెషన్ :- 10**

సమయం : 2 గంటలు

విషయం : గ్రామ సంఘ నిర్మాణం,

పద్ధతి : డయాగ్రామ్, చిన్న గ్రూపుల చర్చ,

కావలసిన మెటీరియల్: తెల్లకాగితాలు, బ్రౌన్ షీట్లు, ఫెవి స్టిక్, మార్కర్స్

డయాగ్రామ్ పద్ధతి

- ప్రతి గ్రూపునుండి ఇద్దరు లీడర్లు గ్రామ సంఘానికి ప్రతినిధులుగా ఉంటారు. వీరు సర్వసభ్య ప్రాతినిధ్య సభ్యులుగా ఉంటారు.
- ఈ ప్రాతినిధ్య సభ్యుల నుండి 5 గురి వ్యక్తులను కార్యవర్గ సభ్యులుగా (ఆఫీసు బేరర్లు) ఎన్నుకుంటారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారిగా బాధ్యతలు తీసుకుంటారు.

ఈ గ్రామ సంఘానికి వాటర్‌షెడ్ అసోసియేషన్ అధ్యక్షులు, వాటర్‌షెడ్ కమిటీ ఛైర్మన్ సలహాదారులుగు ఉంటారు. ఎనిమేటర్ ఫెసిలిటేటర్ బాధ్యతలు తీసుకుంటారు.

## ✪ గ్రామ సంఘం విధులు, బాధ్యతలు:

1. అతిపేద వారిని గుర్తించడం,
2. బృందాలుగా ఏర్పరచి, గ్రామ సంఘంలో సభ్యులుగా చేర్చుకొనుట
3. సంఘాల సమాచారాన్ని సేకరించి వాటి పనితీరుని పర్యవేక్షించటం
4. సంఘాల రికార్డులను ఆడిట్‌తో పాటుగా సంఘం యొక్క లెక్కలను ఆడిట్ చేస్తుంది.
5. సంఘాలను బలోపేతం చేయుటకు కావలసిన శిక్షణలను అందించుట
6. పరిపతి సౌకర్యం అందిస్తుంది.
7. గ్రూపుల పనితీరును కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి (మానటరింగ్) వాటి ప్రభావాలను అంచనా వేస్తుంది.
8. సామాజిక సమస్యలపై స్పందించుట
9. వివిధ శాఖలను సమన్వయ పరచి వాటి సేవలను సంఘ సభ్యులకు అందిస్తుంది.
10. ఉత్పత్తులకు మార్కెటింగ్ లింకేజిలను ఏర్పాటు చేస్తుంది.
11. గ్రామ స్థాయిలో సేవలను అందించుటకు సంఘం స్త్రీలను గుర్తించి వారికి తగిన శిక్షణలు ఇచ్చి వారి సేవలను వినియోగించుకుంటుంది.
12. ప్రతినెల క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజా స్వామ్య పద్ధతిలో నిర్ణయాలు చేసి కార్యక్రమాలు అమలు చేస్తుంది.
13. గ్రామ స్థాయిలో సమిష్టి భూముల అభివృద్ధికి, తిండి భద్రత, ఆరోగ్యం, పారిశుధ్యం మరియు నీటి సంరక్షణ కార్యక్రమాలలో కమిటీగా ఏర్పడి గ్రామాభివృద్ధికి తోడ్పడుతుంది.
14. గ్రామ సంఘం ప్రతినిధులు, వారి గ్రూపుల జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుని తోడ్పడుతుంది.

## ✪ గ్రామ సంఘం ఆఫీసు బేరర్లు, విధులు, బాధ్యతలు:

అధ్యక్షురాలు

- జనరల్ బాడీ మరియు కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి, సమావేశానికి అధ్యక్షత వహిస్తుంది. సమావేశం సక్రమంగా జరిగేటట్టు బాధ్యత తీసుకుంటుంది.
- కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలను మరియు కట్టుబాట్లను అమలు పర్చడం
- బయటి సంస్థలతో సమావేశం అయినప్పుడు గ్రామ జీవనోపాదుల సంఘం తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది.
- గ్రామ జీవనోపాదుల సంఘం, కార్యదర్శి కోశాదికార్లతో పాటు బ్యాంకు ఖాతాలో సంతకందారుగా ఉంటుంది.
- పి.ఐ.ఏ. స్థాయిలో సమావేశానికి తప్పనిసరిగా హాజరవుతుంది.
- బయట సంస్థలతో లింకేజి ఏర్పరుస్తుంది.

కార్యదర్శి

- గ్రామ జీవనోపాధుల సంఘం, లెక్కలు మరియు రికార్డులు, ఎప్పటికప్పుడు నమోదుఅయ్యేటట్లు చర్య తీసుకుంటుంది.
- సంవత్సరాంతానికి గ్రామ జీవనోపాదుల సంఘం లెక్కలు ఆడిటింగ్ చేయడానికి బాధ్యత తీసుకుంటుంది.
- ప్రతి నెల గ్రామ జీవనోపాదుల సంఘం మీటింగ్‌లో గ్రామ సంఘం జమా ఖర్చుల నివేదికను సమర్పిస్తుంది.
- అధ్యక్షురాలు మరియు కోశాధికారితో పాటు బ్యాంకులో సంతకందారుగా ఉంటుంది
- గ్రామ జీవనోపాదుల సంఘంనకు చెందిన అన్ని రకాల ఆస్తులకు బాధ్యత వహిస్తుంది
- సభ్య గ్రూపుల నుంచి వచ్చిన జీవనోపాది మద్దతు ప్రతి పాధనలను పరిశీలించి కమిటీకి సమర్పిస్తుంది.
- సభ్య గ్రూపుల బకాయి వివరములు కమిటీకి తెలియచేస్తూ తగిన చర్యలు తీసుకునేలా చూస్తుంది.

కోశాధికారి:

- గ్రామ జీవనోపాధల సంఘానికి వచ్చే అన్ని రకాలైన జమలు, చెల్లింపులు, వసూళ్ళు చేయడం, వాటి రశీదు తయారుచేసి ఇవ్వడం
- గ్రామ సంఘం ద్వారా జరిగే నగదు ఖర్చులు, ఇతరుకలు నగదు చెల్లింపులు, నగదు లావాదేవీలు మొత్తం కోశాధికారి చేతినుండి జరుగుతాయి
- గ్రామ జీవనోపాదుల సంఘం - ప్రతి నగదు, ఆర్థిక లావాదేవీలను రికార్డులోకి నమోదు అయ్యేటట్లుగా చర్య తీసుకుంటుంది.
- అధ్యక్షురాలు, కార్యదర్శితో పాటు బ్యాంకు ఖాతాలో సంతకందారుగా ఉంటుంది.

గౌరవ సభ్యుల పాత్ర

- ప్రతి నెలా గ్రామ సంఘం సమావేశానికి హాజరై, చర్చలో పాల్గొని, సలహాదారులగావ్యవహరించాలి.

- వాటర్‌షెడ్ కార్యక్రమాల గురించి చర్చించి గ్రామ సంఘం కార్యక్రమాలతో అనుసంధాన పరచాలి.
- వాటర్‌షెడ్ నుండి ఇవ్వాల్సిన రివాల్వింగ్ ఫండ్‌ను సమాయానుసారంగా గ్రామ జిల్లా సంఘంకు విడుదలయ్యేటట్లు చూడాలి. ఇంతకుముందే గ్రూపులకు ఇచ్చిన రివాల్వింగ్ ఫండ్ గ్రామ జిల్లా సంఘ ఖాతాకు జమ అగునట్లు చూడాలి.

## ✪ సభ్య సంఘాల బాధ్యతలు

- జీవనోపాధుల మద్దతు కొరకు పేద సభ్యురాళ్ళను పావర్టి ర్యాకింగ్ ద్వారా గుర్తించాలి. ఆదాయభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలి. కొత్త గ్రూపులను ఏర్పాటు చేయటంలో, గ్రామ సంఘం కమిటీకి సహకరించాలి.
- క్రమం తప్పకుండా నిర్ధిష్ట తేడా, సమాయాలలో సమావేశాలు జరుపుకోవాలి, గ్రామ సంఘం మీటింగ్‌లకు తమ గ్రూపు ప్రతినిధులు హాజరయ్యేటట్లు చూడాలి.
- గ్రామ స్థాయిలో ఉన్న సంఘ మిత్రుల సేవలను వినియోగించుకొనుటలో గ్రామ సంఘం మద్దతు తీసుకోవాలి.
- సాముదాయక వనరుల అబివృద్ధికి తిండి భద్రతా, ఆరోగ్య, పారిశుద్ధ్య మరియు నీటి సంరక్షణ కార్యక్రమాల అమలుకై విధిగా తోడ్పడాలి.
- గ్రామ సంఘం నుండి జీవనోపాధుల మద్దతు కొరకు పొందిన ఋణాలను విధిగా నిర్ధిష్ట సమయంలో తిరిగి చెల్లించాలి.

☆ స్టాఫ్ అండ్ చెక్:

1. గ్రామ సంఘం బాధ్యతలపై అవగాహన కలిగిందా లేదా?
2. ఆఫీసు బేరర్లు, ఎస్.హెచ్.జి.లు ఎనిమేటర్‌లు బాధ్యతలు తెలుసుకున్నారా లేదా?

**సెషన్:- 11**

ముగింపు

సభ్యులందరి దగ్గర ఫీడ్‌బ్యాక్ తీసుకొని మూల్యాంకనం చేసి కార్యాక్రమాన్ని ముగించాలి.

- - -